www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు


జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 2 సంచిక -350 గురువారం 13 మార్చి 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts




# ప్రజాపాలన కొత్త పుంతలు

## తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగం

**అభివృద్ధి, ప్రగతివైపు**
**తెలంగాణ అడుగులు**
**రైతుల అభివృద్ధికి అనేక రకాల చర్యలు**
**రుణమాఫీ, రైతుభరోసా**
**వంటి పథకాల అమలు**
**రికార్డుస్థాయిలో 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి**
**తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉంది**
**గేమ్‌ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం**
**స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు**
**సభకు హాజరైన విపక్షనేత కెసిఆర్**

హైదరాబాద్,మార్చి 12 ప్రజావినికిడి: అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు వేస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రశంసించారు. మా ప్రభుత్వం సామాజిక న్యాయం సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. తెలంగాణకు రైతులే ఆత్మ అని, వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ప్రజల కోసం నిరంతరం శ్రమించే వాళ్లే అన్నదాతలు అని జిష్ణుదేవ్ వర్మ కొనియాడారు. 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పతి చేసి దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని ప్రశంసించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు బుధవారం ఉదయం గవర్నర్ ప్రసంగంతో ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రసంగించారు. తెలంగాణ భౌగోళిక ప్రాంతమే కాదని, ఒక భావోద్వేగ ప్రాంతమని, స్థిరత్వం, దృఢ సంకల్పానికి గుర్తు తెలంగాణ అని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉందని, రైతులకు మద్దతివ్వడం వారిని శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే తమ బాధ్యత అని, దేశంలోనే అత్యధికంగా ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని తెలియజేశారు. రైతులకు రుణమాఫీ చేశామని,ఽ**మిగతా 2లో..**



# ఆరు నెలల తర్వాత

## అసెంబ్లీ సమావేశాలకు కెసిఆర్ హాజరు

### స్వాగతించిన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

హైదరాబాద్,మార్చి 12 ప్రజావినికిడి: బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ అసెంబ్లీకి హాజరయ్యారు. దాదాపు 50 నిమిషాలు ముందుగానే అసెంబ్లీకి వచ్చారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు స్వాగతం పలికారు. అయితే గత పదిహేను నెలలుగా ప్రధాన ప్రతిపక్షనేతగా కేసీఆర్ అసెంబ్లీకి రావడంలేదన్న విమర్శల నేపథ్యంలో.. ఈసారి అసెంబ్లీకి హాజరుకావాలని నిర్ణయించుకున్నారు. . ఇందులో భాగంగా 50 నిమిషాలు ముందుగానే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. అసెంబ్లీకి వచ్చిన కేసీఆర్.. **మిగతాది 2లో..**

# మార్చి 27 వరకు అసెంబ్లీ సమావేశాలు

**17,18 తేదీల్లో బిసి రిజర్వేషన్లపై చర్చ**
**19న బడ్జెట్..21,22 తేదీల్లో చర్చ**
**బిఎఎసి సమావేశంలో నిర్ణయం**




హైదరాబాద్,మార్చి 12 ప్రజావినికిడి: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మార్చి 27 వరకు జరుగుతాయి. 14న హోలీ, 16న ఆదివారం, 20, 23న సెలవులు ఉన్నాయి. ఈ నాలుగు రోజులు మినహాయించి 12 రోజులు సమావేశాలు జరగబోతున్నాయి. చాలా రోజుల తర్వాత మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. బడ్జెట్ సమావేశాల్లో పాల్గొంటారని కెటిఆర్ ఇప్పటికే ప్రకటించారు. అటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీసీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును 15వ తేదీన ప్రవేశపెట్టబోతోంది. 17, 18వ తేదీల్లో బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై ప్రత్యేకంగా చర్చలు జరుపుతారు. కీలకమైన బడ్జెట్ ను 19వ తేదీన ఆర్థిక శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రవేశ పెడుతారు. 20వ తేదీన సెలవు కాబట్టి 21, 22వ తేదీల్లో బడ్జెట్ మీద చర్చిస్తారు. 24 , 25, 26వ తేదీల్లో పద్దులపై చర్చలు జరుపుతారు. చివరగా 27వ తేదీన ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశ పెడుతారు**మిగతాది 2లో..**

# విద్యారంగానికి పెద్దపీట

## ఉద్యోగ నియామకపత్రాలు అందించిన సిఎం రేంవత్

**ప్రభుత్వ విద్యారంగం**
**తీరు అధ్వాన్నం**
**ప్రైవేటు రంగంతో**
**పోటీపడలేక పోతున్నారు**
**లెక్చరర్లు కళాశాలను**
**తీర్చిదిద్దాలి**
**గత పాలనలో నిరుద్యోగ**
**సమస్య తీవ్రం**
**అధికారంలోకి రాగానే 55**
**రోజుల్లో నియామకాలు**



హైదరాబాద్ మార్చి 12 ప్రజావినికిడి: తెలంగాణలోని ఇంటర్ కాలేజీలను గొప్పగా తీర్చి దిద్దాల్సిన బాధ్యత జూనియర్ లెక్చరర్ల మీద ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద పీట వేస్తున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వంతో పోలిస్తే తమ ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు వేగంగా చేపట్టిందన్నారు. **మిగతాది 2లో..**

# అసెంబ్లీ సమావేశాలకు విధిగా హాజరు కావాలి

**ప్రతి విషయంలోనూ అవగాహనతో ఉండాలి**
**విపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలి**
**సిఎల్‌పి భేటీ సిఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు**



హైదరాబాద్: మార్చి 12 ప్రజావినికిడి:అసెంబ్లీ సమావేశాలకు అందరు ఎమ్మెల్యేలు తప్పనిసరిగా హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రతిపక్షాలు గందరగోళం చేసే ప్రయత్నం చేస్తాయని, సంయమనంతో వ్యవహరించాలని సీఎం సూచించారు. అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని పలు సూచనలు చేశారు. **మిగతాది 2లో..**

# ఈ నెల 25 లోగా కౌంటర్ దాఖలు చేయాలి

**బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు**
**కేసులో సుప్రీం కీలక ఆదేశాలు**
**అసెంబ్లీ సెక్రెటరికి, తెలంగాణ ప్రభుత్వానికి,**
**ఈసీకి నోటీసులు జారీ**
**కారు గుర్తుపై గెలిచి కాంగ్రెస్ లోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై**
**అనర్హత వేటు వేయాలని బిఆర్ఎస్ డిమాండ్**



# డీలిమిటేషన్ పై త్వరలో అఖిలపక్షం

**రాజకీయాలకు అతీతంగా అన్నిపార్టీలూ హాజరుకావాలి**
**త్వరలోఅఖిలపక్షం తేదీ, సమయం ఖరారు**
**వివిధ పార్టీలకు డిప్యూటీ సీఎంభట్టి విక్రమార్క, జానారెడ్డి బహిరంగ లేఖ**



హైదరాబాద్: మార్చి 12 ప్రజావినికిడి: డీలిమిటేషన్ పై త్వరలోనే అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. త్వరలో నిర్వహించబోయే అఖిలపక్ష భేటీకి హాజరు కావాల్సిందిగా భట్టి విక్రమార్క, జానారెడ్డి బుధవారం వివిధ రాజకీయ పార్టీలకు బహిరంగ లేఖ రాశారు. కాగా ఇటీవల జరిగిన కేబినేట్ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్టు ఆ లేఖలో వెల్లడించారు. జనాభా ప్రాతిపదికన జరగబోయే డీలిమిటేషన్ తో తెలంగాణకు అన్యాయం జరగనుందని, జరగబోయే నష్టాన్ని గురించి అన్ని పార్టీలతో చర్చించి ఒక తీర్మానాన్ని కేంద్రానికి పంపాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు నిర్వహిస్తున్న ఈ సమావేశానికి అన్ని పార్టీల నేతలు హాజరుకావాలని ఆ లేఖలో కోరారు. సమావేశానికి సంబంధించిన తేదీని, వేదికను త్వరలోనే ప్రకటిస్తామని పేర్కొన్నారు. కాగా ఇటీవల సౌత్ లో డీలిమిటేషన్ విధానంపై తీవ్ర చర్చ జరుగుతోంది. దక్షిణాది రాష్ట్రాలు ఈ విధానాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాయి. తక్కువ జనాభా కలిగిన దక్షిణాది రాష్ట్రాలు ఈ విధానం వలన నష్టపోతాయని, డీలిమిటేషన్ విధానాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాయి. కొనసాగించాలనుకుంటే 1971 జనాభా ప్రాతిపదికన తీసుకోవాలని ఇటీవల తమిళనాడు కేంద్రానికి తీర్మానం పంపిన విషయం తెలిసిందే.

# గవర్నర్ ప్రసంగమా.. గాంధీభవన్‌లో ప్రెస్‌మీటా?

**ప్రభుత్వం గవర్నర్‌తో అన్నీ**
**అబద్ధాలే చెప్పించింది**
**దశదిశ లేని**
**గవర్నర్ ప్రసంగం**
**మీడియా పాయింట్‌లో**
**కెటిఆర్ ఘాటు వ్యాఖ్యలు**



హైదరాబాద్: మార్చి 12 ప్రజావినికిడి: రాష్ట్ర శాసనసభలో గవర్నర్ చేసిన ప్రసంగం పూర్తిగా ప్రాథమికంగా రాసిన ఒక ప్రెస్ నోట్‌లా ఉందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. గవర్నర్ ప్రసంగం చేసినట్లు అనిపించడం లేదని, గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్‌లో మాట్లాడినట్లు ఉంద ని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తెలంగాణ అసెం బ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభంలో భాగంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఉభయ సభలను ఉద్దేశించి బుధవారం చేసిన ప్రసంగంపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో బుధవారం కెటిఆర్ మాట్లాడుతూ గత 15 నెలల పాలనలో ప్రభుత్వ పాలన పూర్తిగా విఫలమైతే ఒక్క విషయం కూడా నిజం చెప్పకుండా అన్నీ గవర్నర్ చేత అబద్దాలు చెప్పించారని ధ్వజమెత్తారు. అసలు గవర్నర్ ప్రసంగానికి దశ, దిశా లేదని వ్యాఖ్యానించారు.

# ప్రజాపాలన కొత్త పుంతలు

(మొదటి పేజీ తరువాయి)

రైతుల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 25.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని, ఎకరానికి రూ.12 వేల చొప్పున రైతులకు అందిస్తున్నామని, రైతు నేస్తం అమలు చేస్తున్నామని, వరికి రూ.500 చొప్పున బోనస్ ఇస్తున్నామని, రైతుల కోసం వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేశామన్నారు. గేమ్‌ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం నిలిచిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణి కల్పిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ వివరించారు. ఘనమైన సంస్కృతి నిలయం తెలంగాణ అని అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతుల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రజల కోసం గద్దర్, అంజయ్య వంటి ఎందరో కృషి చేశారన్నారు. జననీ జయకేతనం రాష్ట్ర గీతంగా చేసుకున్నామని తెలిపారు. సామాజిక న్యాయం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించుకున్నామన్నారు. తెలంగాణ ప్రజల కలల సాకారానికే ఈ బడ్జెట్ అని అన్నారు. ప్రజలే కేంద్రంగా పాలన కొనసాగుతోందని గవర్నర్ వెల్లడించారు. ల్గ÷తులకు మద్దతివ్వడం, వారిని శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. దేశంలోనే ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. రైతులకు రుణమాఫీ చేశామని.. ఇదే రైతుల పట్ల చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 23.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని తెలిపారు.

ప్రజలే కేంద్రంగా పాలన సాగుతోందని, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులు, మహిళలు, యువతకు అన్ని విధాలా సహకారం అందిస్తామని చెప్పారు. రైతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఘనమైన సంస్కృతికి నిలయం తెలంగాణ అని పేర్కొన్నారు. తెలంగాణ పురోగమించడమే కాదు.. రూపాంతరం చెందుతోందన్నారు. సమ్మిళిత, స్వయం సమృద్ధి, సాధికార తెలంగాణ విజన్‌తో పని చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సమృద్ధికి దిక్సూచిగా ఉండేలా తెలంగాణ నమూనా ఉండాలని, తెలంగాణ భౌగోళిక పాత్రమే కాదు.. ఒక భావోద్వేగమన్నారు. తెలంగాణ స్థిరత్వం, దృఢసంకల్పానికి గుర్తు అన్నారు.రైతుల స్వేదం, కష్టం మన ప్రజలను పోషిస్తోందన్నారు. 260లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తితో దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని తెలిపారు. ఇది మన రైతుల స్థిరత్వం, అంకిత భావానికి ఓ సాక్ష్యమన్నారు. రూ.2లక్షల పంట రుణమాఫీని అమలు చేస్తున్నట్లు గవర్నర్ పేర్కొన్నారు. ఇది ప్రభుత్వం చేసిన వాగ్దానాల నిర్దిష్ట కాల అమలుకు సాక్ష్యమన్నారు. రైతు భరోసా కింద నేరుగా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా యువతకు సాధికారత లభిస్తోంది. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా అగ్రశ్రేణి శిక్షణ అందుతోంది. సివిల్ సర్వీసు పరీక్షల ఆశావహుల కోసం రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం తెచ్చాం. గతేడాది 55 వేల మందిగా పైగా యువత పభుత్వోద్యోగాలు పొందారు. ఆరోగ్యశ్రీ పథకం కవరేజీ రూ.10 లక్షల వరకు పెంచాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బిల్లు ప్రతిపాదించాం. ఎస్సీ ఉపవర్గీకరణ కోసం బిల్లును ప్రవేశపెట్టనున్నామని గవర్నర్ అన్నారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ గురువారానికి వాయిదా పడింది. సమావేశాలకు ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు హాజరయ్యారు. గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో విపక్ష సభ్యులు నిరసనలు వ్యక్తం చేశారు.



# విద్యారంగానికి పెద్దపీట

గత ప్రభుత్వం సాగదీసి నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమైందని.. కానీ తాము మాత్రం 55 రోజుల్లోనే నియామకాలు పూర్తి చేశామని రేవంత్ చెప్పుకొచ్చారు. కొత్తగా ఉద్యోగాలు పొందిన 1292 మంది జూనియర్ లెక్చరర్లకు, 240 మంది పాలిటెక్నికల్ లెక్చరర్లకు రవీంద్ర భారతిలో సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పడిపోవడం ఆందోళనకరమన్నారు. కొత్తగా నియామకమైనవారు తెలంగాణ భవిష్యత్‌ను తీర్చిదిద్దాలని సూచించారు. ఉద్యోగాలపై కోర్టుల్లో చిక్కుముడులు విప్పుతూ సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. తెలంగాణలో ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీలతో గవర్నమెంట్ విద్యాలయాలు పోటీ పడలేకపోవడం బాధాకరం అన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో చదువు చెప్పే వారికన్నా గవర్నమెంట్ లెక్చరర్లకే ఎక్కువ నాలెడ్జ్ ఉందని.. అయినా రిజల్ట్ వారికంటే తక్కువ రావడంపై శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రైవేట్ సంస్థలకు ధీటుగా ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలను తీర్చి దిద్దాలని చెప్పుకొచ్చారు. ఒక ఇంట్లో ప్రభుత్వ ఉద్యోగం వస్తే..ఆ కుటుంబ భవిష్యత్ మారిపోతుందని.. వారి కష్టాలన్నీ తొలగిపోతాయని వివరించారు. భవిష్యత్ లో మరిన్ని నోటిఫికేషన్లు ఇచ్చి తాము ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడటంలో నిరుద్యోగుల పాత్ర కీలకం అని గుర్తు చేశారు.ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న వారికి సీఎం అభినందలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన మాటల ప్రకారం 57,946 ఉద్యోగ నియామకాలు చేపట్టామని గర్వంగా చెబుతున్నామన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో అయినా మొదటి సంవత్సరంలోనే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు చేపట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో అభివృద్ధి పథంలో నడిస్తే భవిష్యత్‌తరాల అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగం కూడా ఒక కారణమన్నారు. తెలంగాణ సాధనలో నిరుద్యోగులది కీలకపాత్ర అని చెప్పుకొచ్చారు. కేసీఆర్ కుటుంబంలో ఉద్యోగాలు పోవడం వల్లే ఇప్పుడు నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఉద్యోగ నియామకాలు చేపట్టలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టామని తెలిపారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని గ్రహించాలన్నారు. 55 రోజుల్లోనే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామన్నారు. విద్యార్థులపై ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదని.. అది వారి భవిష్యత్‌కు పెట్టుబడి అని చెప్పుకొచ్చారు. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంచాలని తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో విద్యాప్రమాణాలు పెంచేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను నిర్మించబోతున్నామన్నారు. ఇటీవలే 55 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం రూ.11000 కోట్లు కేటాయించామని తెలిపారు. విద్యార్థి, నిరుద్యోగుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని సీఎం చెప్పారు. చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యం ఉండాలన్నారు. ప్రపంచమంతా తెలంగాణ వైపు చూస్తోందన్నారు. ఐటీ, ఫార్మా రంగాల్లో ప్రపంచానికే తెలంగాణ నుంచి ఎగుమతులు జరుగుతున్నాయన్నారు. చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. క్రీడలు మన దేశ ప్రతిష్టను పెంపొందిస్తాయని చెప్పుకొచ్చారు. క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం కల్పించామన్నారు. బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చామన్నారు. పారాలింపిక్స్ క్రీడాకారిణి దీప్తికి గ్రూప్-2 ఉద్యోగం ఇచ్చామని అన్నారు. కొంతమంది స్టేచర్ స్టేచర్ అని మాట్లాడుతున్నారని.. స్టేచర్ ఉందని విర్రవీగినవారు స్ట్రెచర్ మీదకు వెళ్లారన్నారు. స్టేచర్ అనేది స్థానానికి తప్ప వ్యక్తులకు ఉండదని తెలిపారు. కేసీఆర్ తమకు వారసత్వంగా ఇచ్చింది అప్పులు, తప్పులు మాత్రమే అని అన్నారు. ప్రతీ నెలా రూ. 6500 కోట్లు కేసీఆర్ చేసిన అప్పులు తప్పులకే సరిపోతుందన్నారు. రాష్ట్రానికి కేసీఆర్ ఆర్థికంగా క్యాన్సర్ ఇచ్చారని.. క్యాన్సర్ ముదురుతుంటే రాష్ట్రం దివాళా తీసిందంటారా అని అంటున్నారని.. వాస్తవాన్ని ఎన్నాళ్ళు దాచిపెడతారని అన్నారు. తాను వాస్తవాలు చెబుతుంటే? దిగిపో దిగిపో అని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబం మొత్తం ఫ్యామిలీ ప్యాకేజ్‌లా అబద్దాలు మాట్లాడుతున్నారన్నారు. 'అబద్దాల ప్రాతిపదికన తాను రాష్ట్రాన్ని నడపను. వాస్తవాలు మీతో పంచుకుని రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తా. తెలంగాణలో భావితరాల భవిష్యత్ నిర్మాణానికి మీ సహకారం అవసరం. ఎంతసేపు సీఎం కుర్చీని లాక్కుంటామంటే ఎలా.. నన్ను పనిచేయనివ్వాలి కదా మీరు' అంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రరభాకర్, కేశవరావు, మేయర్ గద్వాల విజయలక్ష్మి, సిఎస్ శాంతికుమారి, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఆరు నెలల తర్వాత

(మొదటి పేజీ తరువాయి)

ముందుగా అసెంబ్లీ ఇన్నర్ లాబీలోని బీఆర్ఎస్ఎల్పీలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో అధినేత సమావేశమయ్యారు. అయితే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినా పలువు పార్టీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్సీలు సమయానికి సభకు రాలేదు. మంగళవారం జరిగిన ఎల్పీ సమావేశంలో బీఆర్ఎస్ సభ్యులంతా ముందుగానే అసెంబ్లీకి రావాలని కేసీఆర్ ఆదేశించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఆ పార్టీలోని పలువురు సభ్యులు మాత్రం తీరుమార్చుకోని పరిస్థితి.మరోవైపు బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో ప్రతిపక్షనేత కేసీఆర్‌ను అశ్వారావుపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆదినారాయణ కలిశారు. మర్యాదపూర్వకంగానే కేసీఆర్‌ను కలిశానని కాంగ్రెస్ ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. గతంలో ఆదినారాయణ బీఆర్ఎస్‌లో పనిచేశారని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు. అయితే అసెంబ్లీ లాబీలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో మాజీ మంత్రి కేటీఆర్ (ఈనీసపాస ఓతినితిబబిాస ఐ÷ుఖీ) ముచ్చటించారు. ముఖ్యమంత్రి పేరు ఏంటంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆదినారాయణను అడిగారు కేటీఆర్. రేవంత్ రెడ్డి అంటూ ఎమ్మెల్యే సమాధానం ఇచ్చారు. అయితే బీఆర్ఎస్ ప్రోడక్ట్ కాబట్టి సరైన సమాధానం చెప్పారంటూ కేటీఆర్ టీజ్ చేశారు. అయితే 2014 ఎన్నికల్లో అశ్వారావుపేట నుంచి బీఆర్ఎస్ తరవున ఆదినారాయణ పోటీ చేసిన విషయం తెలిసిందే.

## ఈ నెల 25 లోగా కౌంటర్ దాఖలు చేయాలి

ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో బుధవారం కీలక పరిణామం చోటుచేసుకుంది. కారు గుర్తుపై గెలిచి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న తమ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. అసెంబ్లీ స్పీకర్ చర్యలు తీసుకోకపోవడంతో కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. బుధవారం ఈ పిటిషన్ పై విచారణ జరిపిన జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం ప్రతివాదులకు నోటీసులు పంపింది. ఈ కేసులో అసెంబ్లీ సెక్రెటరీకి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కు, కేంద్ర, రాష్ట ఎన్నికల సంఘాలతో పాటు పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చింది. ఈ నెల 25లోగా ఎట్టి పరిస్థితుల్లో కౌంటర్ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.కాంగ్రెస్ లో చేరిన తమ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేస్తూ జనవరి 15న బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావ్, దానం నాగేందర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్పీ)ను దాఖలు చేశారు. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్, కాలె యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రకాశ్గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి, అరికపూడి గాంధీపై కేటీఆర్ రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లను అన్నింటినీ సుప్రీంకోర్టు కలిపి విచారిస్తోంది.

## గవర్నర్ ప్రసంగమా..గాంధీభవన్‌లో ప్రెస్‌మీటా?

దశ దిశ లేని కేవలం డబ్బాలో గులకరాళ్లు వేసి ఊపితే ఎలాంటి శబ్దం వస్తుందో అలాంటి పరిస్థితే తప్పా మరోమాట లేదని కెటిఆర్ విమర్శల దాడి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతకానితనం వల్ల రాష్ట్రంలో పంటలు ఎండిపోయి రైతులు తీవ్ర ఆందోళనలో ఉంటే ఒక్క మాట కూడా ప్రసంగంలో లేదని అన్నారు. కెసిఆర్‌పై కోపంతో మేడిగడ్డకు మరమ్మతులు చేయలేదని కెటిఆర్ ఆరోపించారు. బీసీలను కులగణన పేరుతో వంచించి, అవమానించారని అన్నారు. ఈ విషయాన్ని తాము చెప్పడం లేదని ఓ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అంటే అందుకు ఆయనను సస్పెండ్ చేశారని అన్నారు. కుల గణన పేరుతో బీసీలను వంచించి, మోసం చేసి బీసీల సంఖ్యను తగ్గిస్తే. ఏదో ఉద్ధరించినట్లు సోషల్ జస్టిస్ అని గవర్నర్ నోటివెంట అబద్ధాలు చెప్పించడం సిగ్గుచేటని పేర్కొన్నారు.

## అసెంబ్లీ సమావేశాలకు విధిగా హాజరు కావాలి

(మొదటి పేజీ తరువాయి)

సభలో వ్యవహరించాల్సిన విధానంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. ప్రజా ప్రభుత్వంలో ఇవి రెండో పూర్తిస్థాయి బడ్జెట్ సమావేశాలని, అత్యంత కీలకమైనవిగా సీఎం స్పష్టం చేశారు. ఈ 15నెలల్లో ప్రజా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై పూర్తిగా చర్చించుకునేందుకు ఈ సమావేశాల్లో అవకాశం ఉందన్నారు. సభ్యులందరూ కచ్చితంగా రావాల్సిందేనని, ప్రతిపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలన్నారు. సమావేశాల్లో సభ్యులంతా సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. అంశాల వారీగా ప్రిపేర్ అయి సభకు రావాలని తెలిపారు. సభ్యుల హాజరుపై ప్రభుత్వ విప్‌లు పర్యవేక్షించాలని సూచించారు. కొందరు ఎమ్మెల్యేలు అసెంబ్లీని నిర్లక్ష్యం చేస్తున్నారని ఈ సందర్భంగా సీఎం అసహనం వ్యక్తం చేశారు. హాజరైతేనే సభలో ఏం జరుగుతుందో తెలుస్తుందన్నారు. సీఎల్పీ భేటీలో మాట్లాడుతుండగా బయటకు వెళ్లిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్‌పై సీఎం అసహనం వ్యక్తం చేశారు. కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. 'చాలామంది సీరియస్ గా పనిచేయట్లేదు. ఒకసారి గెలవడం గొప్పకాదు. మరోసారి అసెంబ్లీకి రావడమే గొప్ప. చాలా మంది బీఆర్ ఎస్ పట్ల సైలెంట్ గా ఉంటున్నారు. అలా చేస్తే మీ మీద అభ్యర్థిని పెట్టరు అనుకుంటున్నారా.. అలా అస్సలు ఊహించుకోకండి. వాళ్ల గురించి నాకు బాగా తెలుసు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత అన్నింటికీ ధైర్యంగా ముందుకెళ్లాలి' అంటూ చెప్పుకొచ్చారు సీఎం రేవంత్.

మీటింగ్ మధ్యలో నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్ బయటకు వెళ్లడంపై సీఎం రేవంత్ సీరియస్ అయ్యారు. 'ఓ వైపు నేను ఇంత సీరియస్ గా మాట్లాడుతుంటే అతనేంటి అలా వెళుతున్నారు. ఇంత నాన్ సీరియస్ గా ఉంటే ఎలా.. మనం మరోసారి గెలవాలంటే చాలా సీరియస్ గా పనిచేయాల్సిందే. రాజకీయాలు అంటే పిల్లలాటలు కాదు. అందరం కలిసి పనిచేస్తేనే మరోసారి మన ప్రభుత్వం వస్తుంది. కొందరి వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు రావొద్దు. ఇక నుంచి అందరూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండాలి. వచ్చే నెల 6వ తేదీ నుంచి అన్ని జిల్లాల ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి లంచ్ మీటింగ్ పెట్టుకుందాం. అందరి పనితీరుపై చర్చిద్దాం' అంటూ సీరియస్ గా క్లాస్ తీసుకున్నారు.

## మార్చి 27 వరకు అసెంబ్లీ సమావేశాలు

ఈ సమావేశాలు అత్యంత కీలకం కానున్నాయి. ఎందుకంటే బీసీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం బీసీలంతా ఎదురు చూస్తున్నారు. ఈ బిల్లులో బీసీ రిజర్వేషన్ల కోటాపై స్పష్టత వస్తే కీలక పరిణామాలు చోటుచేసుకుంటాయి. అంతే కాకుండా కేసీఆర్ ఓడిపోయిన తర్వాత మొదటిసారి అసెంబ్లీలో ప్రసంగించబోతున్నారు. ప్రతిపక్షాలకు ధీటుగా సమాధానాలు చెప్పాలని రేవంత్ ప్రభుత్వం కసరత్తులు స్టార్ట్ చేసింది. కాబట్టి గతంలో జరిగిన సమావేశాల కంటే ఈ సమావేశాలు మరింత వేడెక్కడం ఖాయం. స్పీకర్ గడ్డం ప్రసాదకుమార్ అధ్యక్షతన జరిగిన బిఎఎసి సమావేశంలో అసెంబ్లీ పనిదినాలపై చర్చించారు. అసెంబ్లీలో స్పీకర్ ఛాంబర్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈనెల 27 వరకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. గురువారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానాన్ని ప్రవేశపెట్టి.. దానిపై చర్చించి ఆమోదం తెలుపనున్నారు. అలాగే 14న హోలీ పండుగ నేపథ్యంలో సెలవు ప్రకటించారు. 16న ఆదివారం. 17న ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధతపై చర్చించనున్నారు. 18న బీసీ కులగణన, రిజర్వేషన్లపై చర్చ జరుగనుంది.21నబడ్జెట్‌పై చర్చించనున్నారు. అలాగే మూడు రోజుల పాటు పద్దులపై చర్చ జరుగనుంది. 27న ద్రవ్యవినిమయ బిల్లుకు ఆమోదం తెలుపుతారు. దాదాపు 11 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నాయి. కనీసం 20 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని స్పీకర్ దృష్టికి బీఆర్ఎస్ నేతలు తీసుకెళ్లారు. అయితే ఈనెల 27 వరకు సభను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ నుంచి హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, బిజెపి నుండి మహేశ్వర్ రెడ్డి, సీపీఐ నేత కూనంనేని సాంబశివరావు, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్ ఓవైసీ హాజరయ్యారు.

## త్రిభాషా విధానంపై మరోమారు అక్కసు

### అది బిజెపి విద్యావిధానం అని స్టాలిన్ విమర్శలు

చెన్నై మార్చి 12 ప్రజావినికిడి:



జాతీయ విద్యా విధానంలో భాగమైన త్రిభాషా సూత్రంపై తమిళనాడు సిఎం స్టాలిన్ మరోమారు అక్కసు వెళ్లగక్కారు. దీని అమలుపై కేంద్ర ప్రభుత్వం, తమిళనాడు సర్కార్‌ల మధ్య కొంతకాలంగా తీవ్ర వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ అంశంపై డీఎంకే-భాజపా మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఎన్‌ఈపీపై మరోసారి స్పందించిన తమిళనాడు ముఖ్యమంత్రి ఎమ్‌కే. స్టాలిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'కేంద్రంలోని మోదీ సర్కార్ ప్రవేశ పెట్టిన ఎన్‌ఈపీ.. విద్యా విధానం కాదు. అది భాజపా విధానం. భారత్‌ను అభివృద్ధి చేసే ఉద్దేశం వారికి లేదు. కేంద్రం దేశవ్యాప్తంగా హిందీని వ్యాప్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. జాతీయ విద్యా విధానాన్ని తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ఎందుకంటే ఇది రాష్ట్రంలోని విద్యా వృద్ధిని సమూలంగా నాశనం చేస్తుంది. సామాజిక న్యాయం అందించే రిజర్వేషన్లను ఎన్‌ఈపీ అంగీకరించదు' అని రాష్ట్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న స్టాలిన్ ఆరోపించారు. 'ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన తరగతుల అభివృద్ధిని ఎన్‌ఈపీ వ్యతిరేకిస్తుంది. 3, 5 తరగతులకు పబ్లిక్ బోర్డు పరీక్షలు నిర్వహించి.. విద్యార్థుల వడపోతకు భాజపా ప్రయత్నిస్తోంది. వృత్తి విద్యా పేరుతో కుల విద్యను ప్రవేశపెడుతోంది' అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. కాగా.. త్రిభాషా సూత్రం అమలుపై ప్రతిపక్షాలు, ముఖ్యంగా డీఎంకే పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇటీవల ఈ అంశాన్ని లోక్‌సభలో డీఎంకే ఎంపీ లేవనెత్తారు. తమిళనాడు అధికార పార్టీ డీఎంకే తీరుపై కేంద్రం మండిపడుతోంది. విద్యార్థుల భవిష్యత్తుతో డీఎంకే చెలగాటమాడుతోందని.. భాషా పరమైన వివాదాలు సృష్టించడమే వారు పనిగా పెట్టుకున్నట్లున్నారంటూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఆరోపించారు. మరోవైపు, లోక్‌సభ నియోజక వర్గాల పునర్విభజన అంశంపై కూడా ప్రతిపక్షాలు భగ్గుమంటున్నాయి. దీని ద్వారా దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని.. పార్లమెంట్‌లో సీట్ల సంఖ్య తగ్గుతుందని ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

----------

## బంగ్లా నుంచి అక్రమ చొరబాట్లు

### 2601 మంది బంగ్లాదేశీయుల అరెస్ట్

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్

న్యూఢిల్లీమార్చి 12 ప్రజావినికిడి: భారత్‌లోకి బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులను అడ్డుకోవడానికి కేంద్ర ప్రభుత్వం వేగవంతంగా చర్యలు తీసుకుంటుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ పేర్కొన్నారు. బంగ్లాదేశ్ సరిహద్దులో భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించిన 2601 మంది బంగ్లాదేశీయులను భారత బలగాలు అరెస్టు చేసినట్లు 2024 జనవరి నుంచి ఈ ఏడాది జనవరి మధ్య కాలంలో వీరిని అదుపులోకి తీసుకున్నామన్నారు. రాజ్యసభలో ఈమేరకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. భారత్-బంగ్లా సరిహద్దు ప్రాంతంలో భద్రతను బలోపేతం చేయడానికి అధునాతన నిఘా, సాంకేతిక వ్యవస్థ, సమగ్ర ఇంటిగ్రేటెడ్ బోర్డర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ వంటివి వినియోగిస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా నిరంతర పెట్రోలింగ్, చొరబాటుకు అవకాశం ఉన్న ప్రదేశాల్లో ఫ్లడ్‌లైట్లు, సోలార్ లైట్లు ఏర్పాటు, నదీ ప్రాంతాల్లో నిరంతరం పడవలతో పహారా చేపడుతున్నామన్నారు. బీఎస్ఎఫ్ నేతృత్వంలోని 15 మానవ అక్రమ రవాణా నిరోధక విభాగాలు భద్రతా ప్రమాణాలను మరింత బలోపేతం చేస్తున్నాయని వెల్లడించారు. గతేడాది ఆగస్టు 5న హసీనా ప్రభుత్వం పతనమైన అనంతరం తాజాగా ఇరు దేశాల భద్రతా బలగాల అడిషనల్ డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారుల మధ్య చర్చలు జరిగాయని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా భారత్-బంగ్లా మధ్యనున్న 4,096 కిలోమీటర్ల పొడవైన సరిహద్దులో కంచె లేని ప్రాంతాల్లో కంచె వేయడానికి అంగీకారం కుదిరిందని పేర్కొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
గురువారం 13 మార్చి 2025

# ఇఫ్తార్ విందు లో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..

## బీఆర్ఎస్ నాయకుడు పల్లె శ్రీనివాస్ రెడ్డి ఇఫ్తార్ విందు ఏర్పాటు..

### హాజరైన మాజీ ఎంపిపి వై.రవీందర్ యాదవ్ బిఆర్ఎస్ నాయకులు..





ప్రజావినికిడి,(షాద్ నగర్):
హిందూ ముస్లింల సఖ్యతకు రూపమే ఇఫ్తార్ విందు అని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు.దేశంలోని ముస్లిం సోదరులందరూ రంజాన్ పండుగ సందర్భంగా పురస్కరించుకొని పండుగ కంటే ముందు 30 రోజులు నెలవంక దర్శనం తర్వాత ప్రతిరోజు ఉపవాసం ఉంటూ భగవంతునికి ప్రార్ధనలు చేస్తూ ఉపవాస దీక్షలను పాటిసస్తారని అని ఎమ్మెల్సి నవీన్ రెడ్డిఅన్నారు.షాద్ నగర్ చౌరస్తాలోని మజీద్ లో బీఆర్ఎస్ నాయకుడు చిల్కమర్రి మాజీ సర్పంచ్ పల్లె శ్రీనివాస్ రెడ్డి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎంపిపి వై.రవీందర్ యాదవ్ బిఆర్ఎస్ నాయకులు మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజ్,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్,మాజీ సర్పంచులు మోబిన్ ఘోరీ,అశోక్, మచ్చేందర్,రంగయ్య గౌడ్,భూపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,చందు నాయక్,చంద్రశేఖర్, రంగయ్య,సాయి యాదవ్,మాజీ కౌన్సిలర్లు చింటూ, వెంకట్రాంరెడ్డి,జూపల్లి శంకర్, నాయకులు వీరేశం గుప్తా,నక్కల వెంకటేష్ గౌడ్, రఘుపతి రెడ్డి, మహమ్మద్ ఎజాజ్ (అడ్డు), బిలాల్, పర్వేజ్,అజహార్, సాధక్,చిలకమర్రి ఆనంద్,మహబూబ్, రహమత్ అలీ, అబ్బాస్,మినాజ్ తదితరులు,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# మార్చి 14న రంగోలి 2025 ఈవెంట్








ప్రజావినికిడి,(హైదరాబాద్:
జె ఎస్ క్రియేషన్స్ నిర్వహిస్తున్న రంగోలి 2025 ఈవెంట్ ప్రెస్ మీట్ బుధవారం రోజు ఘనంగా జరిగింది.ఈవెంట్ ఆర్గనైజర్స్ శరత్, జిబిన్ తోపాటు యాక్టర్స్ కీర్తి క్వీన్, మేఘనా చౌదరి,మేరీ సింథియా,సూరజ్ మరియు రమ్య హాజరయ్యారు.
ఈవెంట్ ఆర్గనైజర్ శరత్ మాట్లాడుతూ, “అందరికీ గుడ్ ఈవెనింగ్,మీడియా భాగస్వాములకు మా ప్రత్యేక ధన్యవాదాలు. కె ఎస్ క్రియేషన్స్ మార్చి 14న రాంగోళి 2025ని నిర్వహిస్తోంది.ఈ ఈవెంట్ ఎంట్రీ కి ఏజ్ లిమిట్ ఏమీ లేదు, కాబట్టి దయచేసి మీ స్నేహితులు,కుటుంబ సభ్యులు పిల్లలతో కలిసి హోలీ జరుపుకోండి.పిల్లల కోసం మాకు ప్రత్యేక వినోద కార్యక్రమాలు ఉన్నాయి.భద్రత ఉత్తమంగా ఉంటుంది మరియు మేము సి సి కెమెరాలు,మగ మరియు ఆడ బౌన్సర్లతో అందరినీ జాగ్రత్తగా చూసుకుంటాము.మా ప్రధాన థీమ్ రెయిన్ డ్యాన్స్ అలాగే ఇది మీ పిల్లలతో ఆనందించడానికి సరదాగా ఉంటుంది. సెలబ్రిటీలు ఇన్ఫ్లుయెన్సర్ల విజిట్ వారి కార్యక్రమాలతో పాటు ఒకే వేదికలో ఐదుగురు డిజెలు ఉంటారు. భాంగ్‌తో పాటు,చాలా ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేయబడతాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మార్చి 14న ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు హోలీ వేడుకలు జరుగుతాయి.మేము 1500-2000 సామర్థ్యాన్ని అంచనా వేస్తున్నాము అలాగే పిల్లలకు 99/- నుండి 3999/- వరకు టిక్కెట్ ధరలు ఉన్నాయి. చర్మ అలెర్జీలను నివారించడానికి మరియు మా కస్టమర్లను రక్షించడానికి మేము ఆర్గానిక్ రంగులు మంజీర నీటిని ఉపయోగిస్తున్నాము. ట్రాఫిక్ విభాగం అలాగే పోలీసు శాఖ నుండి అన్ని అనుమతులు తీసుకున్నాము. దయచేసి వాకిన్ స్ట్రీట్ డ్రైవ్‌లో మీ కుటుంబంతో వచ్చి హోలీ సెలబ్రేట్ చేసుకోండి.
మిస్ ఇండియా పీపుల్ ఛాయిస్ అవార్డ్ విన్నర్ మేరీ సింథియా మాట్లాడుతూ, “హలో నేను మేరీ సింథియా, నమస్కారం అందరికి. నేనూ మిస్ ఇండియా పీపుల్ ఛాయిస్ విజేత.జెఎస్ క్రియేషన్స్ ద్వారా రంగోలిక్ 2025లో మార్చి 14న హైదరాబాద్‌లో ఉత్తమ ఈవెంట్ జరగనుంది. మీ కుటుంబంతో కలిసి రండి మరియు హోలీని జరుపుకోండి. ఇక్కడ రైన్ థీమ్ ప్రత్యేకత.యాక్టర్ మేఘనా చౌదరి మాట్లాడుతూ, “హాయ్,అందరికి నమస్కారం.ఈ కార్యక్రమానికి హాజరైనందుకు మీడియా, ఇన్ఫ్లుయెన్సర్స్ మరియు మా ప్రియమైన స్నేహితులకు ధన్యవాదాలు.ఈ ఈవెంట్ మాదాపూర్ వాకిన్ డ్రైవ్ లో జరుగుతుంది. అందరూ టికెట్స్ బుక్ చేసుకొని హోలీని మాతో ధూమ్ ధామ్ గా జరుపుకోండి.
యాక్టర్ సూరజ్ మాట్లాడుతూ, “మాదాపూర్‌లోని వాకిన్ డ్రైవ్‌లో జరిగిన జెఎస్ క్రియేషన్స్ రంగోలిక్ 2025 ఈవెంట్‌కు నన్ను ఆహ్వానించినందుకు నేను చాలా సంతోషంగా ఉన్నాను. ఈ కార్యక్రమంలో భాగమైనందుకు చాలా సంతోషంగా ఉంది. నేను చాలా ఉత్సాహంగా ఉన్నాను,పాల్గొని ఆనందించండి.

# తెలంగాణలో మండే కాలం

## ఎండల తీవ్రత పెరుగుతోంది -వాతావరణశాఖ హెచ్చరిక

హైదరాబాద్,మార్చి 12 ప్రజావినికిడి:
మార్చి 13 నుంచి తెలంగాణలో ఎండలు కాక పుట్టించనున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. వేడి గాలులతో, వడగాల్పులతో వాతావరణం మార్చిలోనే మే నెల ఎండలను తలపించనుంది. హైదరాబాద్ నగరంలో పగటి పూట ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల నుంచి 41 డిగ్రీల వరకూ నమోదు కానున్నాయి. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి, యాదాద్రి, మెదక్, సిద్దిపేట్, సిరిసిల్ల, కామారెడ్డి, జనగామ, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల నుంచి 41 డిగ్రీల వరకూ నమోదు కానుంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నారాయణ్ పేట్, వనపర్తి, గద్వాల్ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల నుంచి 43 డిగ్రీల సెల్సియస్ వరకూ నమోదవుతుందని వాతావరణ శాఖ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎండలు మండుతున్నాయి. వేసవికాలం ప్రారంభమైన మొదట్లోనే టెంపరేచర్ 40 డిగ్రీలకు చేరువలో ఉంది. మరో రెండు నెలలు వేసవి కాలం ఉండడంతో ప్రస్తుత ఉష్ణోగతలను చూసి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. గతేడాదితో పోలిస్తే ఈసారి ఎండలు ఎక్కువగా ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. గత మూడునాలుగు రోజుల నుంచి సూర్యాపేట జిల్లాలో నాలుగు ప్రాంతాల్లో 38 డిగ్రీలకు పైగా, 10 ప్రాంతాల్లో 37 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు వర్షాభావ పరిస్థితుల కారణంగా బోరుబావుల్లో నీరు తగ్గిపోయి పంటలు ఎండిపోతున్నాయి. ఏప్రిల్, మే నెలల్లో సాధారణంగా 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. కానీ మార్చి రెండో వారంలోనే 35 డిగ్రీలకు చేరుకొని ఆ తర్వాత 40కి అటు ఇటుగా నమోదవుతుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మార్చి 4న 39.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అంతకుముందు వారం రోజులుగా సాధారణ ఉష్ణోగ్రతలు ఉన్నాయి. ఈనెల 1న 33 డిగ్రీలు, 2న 35 డిగ్రీలు, 3న మరో రెండు డిగ్రీలు పెరిగి 37కు చేరింది. ఈనెల 4న ఏకంగా 39.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బుధవారం నాలుగు మండలాల్లో 38.03 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఈ ఎండాలను చూస్తున్న జనం రానున్న రోజుల్లో ఎలా ఉంటుందోనని భయపడుతున్నారు.




# బిఆర్ఎస్ లక్షా 62 వేల ఉద్యోగాలు ఇస్తే

## కాంగ్రెస్ 5 వేల ఉద్యోగాలు ఇవ్వలేదు:హరీష్ రావు



హైదరాబాద్,మార్చి 12 ప్రజావినికిడి:
కెసిఆర్ ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లకు నియామక పత్రాలు ఇచ్చుకుంటూ ఇంకెంత కాలం డప్పు కొట్టుకుంటావు అంటూ సిఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశిస్తూ మాజీ మంత్రి హరీష్‌రావు వ్యాఖ్యానించారు. ఏడాదిన్నరగా సిఎం ఇస్తున్న నియామక పత్రాలు అన్ని కెసిఆర్ ఇచ్చిన నోటిఫికేషన్లే కదా అని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కెసిఆర్ ప్రభుత్వ హయంలో ఇచ్చిన పాలిటెక్నిక్ లెక్చరర్, జూనియర్ లెక్చరర్ నోటిఫికేషన్లకు, పెట్టిన పరీక్షలకు నియాక పత్రాలు ఇచ్చారని అన్నారు. తొమ్మిదిన్నర ఏళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం లక్షా 62 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చింది వాస్తవం అని చెప్పారు. ఏడాదిన్నర కాలంలో నోటిఫికేషన్ల ద్వారా రేవంత్ రెడ్డి ఇచ్చిన ఉద్యోగాలు 5, 6 వేలు మించి లేదనేది వాస్తవం అని పేర్కొన్నారు. 95 శాతం ఉద్యోగాలు స్థానిక యువతకు దక్కేలా కెసిఆర్ రాష్ట్రపతి ఉత్తర్వులు సాధించారని గుర్తు చేశారు.

# సిఎం పై అనుచిత వ్యాఖ్యలు..యూట్యూబర్ల అరెస్ట్



హైదరాబాద్,మార్చి 12 ప్రజావినికిడి:
సామాజిక మాధ్యమాల్లో సిఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలతో కూడిన వీడియో పోస్టు చేసిన ఇద్దరు యూట్యూ బర్లను పోలీసులు బుధవారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరుచగా వారికి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సైబర్ క్రైమ్ అదనపు సిపి విశ్వప్రసాద్ మీడియాకు వెల్లడించారు. “నిప్పు కోడి’ అనే ఎక్స్ హ్యాండిల్‌లో సిఎంను తిడుతున్న వీడియోను పోస్టు చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి కైలాష్ ఫిర్యాదు చేసినట్టు సీపీ వివరించారు. పల్స్ టివి పేరిట యూట్యూబ్ చానల్ నిర్వహిస్తున్న రేవతి పేరుగల మహిళ ఒక వ్యక్తిని ఇంటర్వ్యూ చేశారు. అందులో అతను సిఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్య లు చేశారు.సదరు మహిళా ఉద్దేశపూర్వకంగానే ఈ వ్యాఖ్యలు చేయించినట్టు తమ దర్యాప్తులో గుర్తించినట్టు సీపీ పేర్కొన్నారు. ఈ వీడియోను ‘నిప్పుకోడి’ అనే ఎక్స్ హ్యాండిల్‌లో ట్రోల్ చేయడంపై తమకు అందిన ఫిర్యాదు మేరకు పల్స్ టివి చానెల్ సిఈఓ రేవతితో పాటు పల్స్ టివి ప్రతినిధి బండి సంధ్య అలి యాస్ తన్వి యాదవ్‌ను కూడా అరెస్టు చేసినట్టు సీపీ తెలిపారు. పల్స్ యూట్యూబ్ కార్యాలయంలో సోదాలు నిర్వహించి రెండు ల్యాప్ టాప్‌లు, రెండు హార్డ్ డిస్క్‌లు, ఒక లోగో, ఒక రూటర్, 7 సిపియూలను స్వాధీనం చేసుకున్నట్టు వివరించారు. వీరిద్దరు ఎవరి నుంచి లబ్ధిపొందుతూ ఈ పని చేస్తున్నారనే కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నట్టు సీపీ విశ్వప్రసాద్ తెలిపారు.

**ఆ ఇద్దరికి 14 రోజుల రిమాండ్.. చంచల్‌గూడ జైలుకు తరలింపు**

సిఎం ను కించపరిచేలా ఉన్న వీడియోను యూట్యూబ్‌లో పోస్టు చేసిన యూట్యూబర్లు రేవతి, బండి సంధ్యకు నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. వారిద్దరికీ ఈనెల 26 వరకు రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి ఆదేశించారు. విచారణ సందర్భంగా రేవతి రిమాండ్‌ను రిజక్ట్ చేయాలని ఆమె తరపు న్యాయవాదులు కోర్టును కోరగా, ఉద్దేశపూర్వకంగా సిఎం రేవంత్ రెడ్డిని అసభ్య పదజాలంతో దూషించిన వీడియో లను సోషల్ మీడియాలో వైరల్ చేసినట్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. బాధ్యతారహిత్యంగా, చట్టవిరుద్ధంగా వ్యవహరించిన వీరిపై చర్యలు తీసుకోవాల్సిందేనని వాదన లు వినిపించారు. పిపి వాదనలతో ఏకీభవించిన కోర్టు రేవతి, సంధ్య ఇద్దరికీ 14 రోజుల రిమాండ్ విధించగా వారిని జైలుకు తరలించారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

## :వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టపల్లి విక్రం గౌడ్...



**అనంతగిరి:** మార్చి 12 ప్రజావినికిడి:
కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పాలవరం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టపల్లి విక్రం గౌడ్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలవరం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తూ,పార్టీ బలోపేతానికి పాటుపడతానని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.అనంతరం తనకు వర్కింగ్ ప్రెసిడెంట్ గా అవకాశం ఇచ్చిన అనంతగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు మాగి నరేష్,పాలవరం గ్రామ శాఖ అధ్యక్షులు మట్టపల్లి రామకోటయ్య,పాలవరం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బొల్లం



అమీనాబాద్‌మార్చి 12 ప్రజావినికిడి:
అనంతగిరి మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు గ్రామ శాఖ అధ్యక్షుడు రామినేని పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని మాట్లాడారు.. ప్రపంచంలో భారతదేశానికి ఓ విశిష్టత ఉందని అన్ని మతాల సమ్మేళనం సర్వమతాలను సమానంగా చూసేది ఒక భారత దేశంలోనే ఉందని అన్నారు. రంజాన్ పండుగకు ప్రధాన కారణం ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఈ నెలలోనే ఆవిర్భవించిందన్నారు. రంజాన్ మాసం ప్రత్యేక ప్రార్థనలు కఠిన ఉపవాస దీక్షలు దాన ధర్మాలు ఆధ్యాత్మిక సందేహాలతో సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్, వీరయ్య, అఫ్జల్, బోస్, సైదులు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు...

# బీసీ సేన ఎంఆర్పీఎస్ పోరాటానికి సంపూర్ణ మద్దతు..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
బుధవారం రోజు షాద్ నగర్ పట్టణంలో వర్గీకరణ అమలుచేసే వరకు గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 పరీక్షల ఫలితాలు నిలిపివేయాలని ఎంఆర్పీఎస్ నిరసన చేస్తున్న పోరాటానికి బీసీ సేన సంపూర్ణ మద్దతు అందిస్తున్నది. వర్గీకరణ వెంటనే అమలు కావలసిన ఆవశ్యకతను అదేవిధంగా మాదిగలకు న్యాయం అందేలా అన్ని చర్యలు తీసుకోవాలనే మన సంకల్పాన్ని, బీసీ సేన స్పష్టంగా ప్రకటిస్తోంది.బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ ముదిరాజ్ గారు మాట్లాడుతూ "మాదిగ హక్కుల కోసం మా పోరాటం నిరంతరం కొనసాగాలి. వర్గీకరణ అమలు లేకుండా పరీక్షల ఫలితాలు విడుదల చేయడం మన మాదిగల అర్హత, న్యాయ సాధికారతను కలలు క్షీణపరుస్తుంది. ఈ నిర్దేశాన్ని అవినీతిని, అసమానతలను మరింత వేగవంతం చేస్తుందని మేము భావిస్తున్నామని వారు అన్నారు.అలాగే, పద్మశాలి మహిళా అధ్యక్షురాలు బీసీ సేన అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి మాట్లాడుతూ, ఎంఆర్పీఎస్ చేస్తున్న పోరాటానికి మేము పూర్తి మద్దతు ఇస్తున్నాము. వర్గీకరణను వెంటనే అమలు చేయకపోతే, పరీక్షల ఫలితాల విడుదల మాదిగలకు ఎదురయ్యే అన్యాయానికి మరింత దారితీస్తుంది.మన పోరాటాన్ని నిలబెట్టేందుకు, సమాజంలో న్యాయం మరియు సమాన అవకాశాల కోసం ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేయాలని మా ఆశయం.ఈ పద్ధతిలో బీసీ సేన మాదిగ రిజర్వేషన్ పోరాటంలో ఉన్న ప్రతి వ్యక్తికి,వారి హక్కుల కోసం,సమాజంలో నిజమైన సమానత్వం సాధించేందుకు, ప్రభుత్వంపై అలాగే సంబంధిత అధికారులపై మద్దతు చాటుతూ,వెంటనే వర్గీకరణ అమలును నిర్దేశిస్తూ,పరీక్షల ఫలితాల విడుదలను నిలిపివేయాలని కోరుకుంటోందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సేన ప్రచార కార్యదర్శి చెరుకు మమత,కుమ్మరి నవనీత,బాలమణి ముదిరాజ్,శకుంతల రెడ్డి,లక్ష్మి గౌడ్,సరస్వతి పద్మశాలి,తదితరులు పాల్గొన్నారు



## నూతన గృహప్రవేశనికి హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..

**ప్రజావినికిడి,(శంషాబాద్):** బుధవారం రోజు శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్బి నగర్ లో గౌరవ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే శ్రీ టి.ప్రకాష్ గౌడ్ గన్ మేన్ రవి నూతన గృహప్రవేశానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే శ్రీ టి.ప్రకాష్ గౌడ్ అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ గణేష్ గుప్తా అన్న మహేందర్ రెడ్డి అన్న కె.చంద్రారెడ్డి అన్న దూడల వెంకటేష్ గౌడ్ నీరటి రాజు ఆయిల్ కుమార్ కోనమల్ల శ్రీనివాస్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వేనెంబర్ 185 లో క్వారీ మైనింగ్ ఆపాలని వినతిపత్రం అందజేత..



ప్రజావినికిడి,(కొందుర్గు): జిల్లేడు చౌదరి గూడెం తాసిల్దార్ కి పద్మారం గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 185 లో క్వారీ మైనింగ్ ఆపాలని పద్మారం గ్రామానికి చెందిన గ్రామస్తులువినతిపత్రం అందజేశారు. సర్వేనెంబర్ 185 లో l.r no A/3449/2008-4 లెటర్ ద్వారా చౌదరి గూడెం తాసిల్దార్ తెలియజేశారు. అప్పటి ఉమ్మడి మండల కొందూరు తాసిల్దార్ వెంకటేష్ యాదవ్ అనే వ్యక్తికి మైనింగ్ లీజు కోసం ఎన్వోస్ ఇవ్వడం జరిగింది.ఏమనగా సర్వే నెంబర్ 185 నుంచి మూడు కిలోమీటర్ల లోపల ఎటువంటి నివాస భవనాలు గాని రోడ్లు గాని వ్యవసాయ పొలాలు గాని లేవు అని ఇవ్వడం జరిగింది. అలాగే అట్టి చుట్టుపక్కల గ్రామాల్లో ప్రజల్లో (వీరన్నపేట్, లక్ష్మీదేవి పల్లి,పెద్ద ఎల్కిచర్ల,పద్మారం) గాని ఎటువంటి సమాచారం లేకుండా పంచనామా చేయకుండా గ్రామసభల ద్వారా ప్రజలకు తెలియపరచకుండా ఎన్‌ఓసి ఇవ్వడం జరిగింది.

# నార్సింగ్ మున్సిపల్ సమగ్ర అభివృద్ధి కల్పననే నా లక్ష్యం.





## ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్..

ప్రజావినికిడి(రాజేంద్రనగర్): నార్సింగ్ మున్సిపాలిటీ ప్రాంతం సమగ్ర అభివృద్ధి సాధించే దిశగా ప్రజల అవసరాలకు అనుగుణంగా రోడ్డు నెట్వర్కు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయుట కాలనీలలో దీర్ఘకాలికంగా ఉన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించుటనే తన లక్ష్యమని ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ అన్నారు. బుధవారం రోజు ఆయన నార్సింగ్ మున్సిపల్ కార్యాలయంలో పత్రిక సమావేశంలో మాట్లాడుతూ, రూపాయలు 81 కోట్లతో మున్సిపల్ లో ఆవశ్యకమైన అభివృద్ధి పనులను త్వరితగతిన చేయుటకు ఆదేశించినట్టు తెలిపారు.
1.రూ.20 కోట్లతో కోకాపేట్ విజేత సూపర్ మార్కెట్ ఎదురుగా ఉన్న 40 బ్రిడ్జి నిర్మాణంతో పాటు అప్రోచ్ రోడ్డు అభివృద్ధి సుందరీకరణ
2. రూ.11.50 కోట్ల తో రాయల్ ఫంక్షన్ హాల్ నుండి నార్సింగ్ జంక్షన్ వరకు ప్రస్తుతం ఉన్న బీటీ రోడ్డు వెడల్పు , ఫుట్ పాత్ నిర్మాణం డివైడర్ నిర్మాణం.3. రూ 13 కోట్లతో కోకాపేట్ సర్కిల్ నుండి గండిపేట్ సాయిబాబా గుడి వరకు బీటీ రోడ్డు వెడల్పు ఫుట్పాత్ నిర్మాణం డివైడర్ నిర్మానం
4. రూ.10. కోట్లతో మంచిర్యాల బాలాజీ నగర్ యందు మెయిన్ రోడ్డు కల్వర్టు నుండి మూసీ నది వరకు బాక్స్ నిర్మాణం చేపట్టనున్నారు అని తెలిపారు.

## బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు
# అసెంబ్లీ ఆవరణలో ఘన స్వాగతం..
### పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి..



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణలో భాగంగా బుధవారం అసెంబ్లీ ఆవరణలో బీఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఘన స్వాగతం పలికారు. ఇందులో భాగంగా మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి కెసిఆర్ కు పుష్పగుచ్ఛమిచ్చి స్వాగతం పలికారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలకు పార్టీ అధినేత,ప్రతిపక్ష నేతగా కెసిఆర్ హాజరు కావడం పట్ల రాష్ట్ర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని,మా పట్ల ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు కెసిఆర్ సిద్ధమయ్యారని భావనతో ప్రజలు ఉన్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం..

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**
**పెద్దగుట్ట తండా, మక్తగూడెంలో**
**ఇందిరమ్మ ఇళ్ళకు శంకుస్థాపన..**
**సొంతింటి కల సాకారం**
**అవుతుందంటూ గ్రామస్తుల ఆనందం..**





ప్రజావినికిడి,(షాద్ నగర్):
కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని,షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.కొత్తూరు మండలంలోని పెద్దగుట్ట తండా,మక్తగూడ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు పైలట్ ప్రాజెక్టు కింద బుధవారం స్థానిక ఎమ్మెల్యే శంకర్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ లబ్ధిదారులతో కలిసి భూమి పూజ నిర్వహించారు అనంతరం గడ్డపారతో మట్టిని తవ్వారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని నిరుపేదలకు ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్,ఎంపీడీవో అరుంధతి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగల్లా హరినాథ్ రెడ్డి,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్,నందిగామ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగ నరసింహ,మాజీ ఎంపిటిసి కుమారస్వామి గౌడ్,మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లారం శేఖర్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ లు దయానంద్ గుప్తా,దయ్యాల మల్లేష్,బోకుల రాజు,ఓబిసి సెల్ చైర్మన్ వడ్డే శేఖర్, మాజీ ఎంపిటిసి మోడీ దర్శన్,గ్రామ కమిటీ అధ్యక్షుడు దయ్యాల శ్రీను,పీర్లగూడెం మహేష్ గౌడ్,శ్రీరాములు,శ్రీను,సిద్దు గౌడ్,శంకర్, లక్ష్మణ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రియా వీర ముష్టి ఆధ్వర్యంలో
# ఘనంగా మహిళా దినోత్సవం..




ప్రజావినికిడి,(అంబర్ పేట్):
తెలంగాణ వీరభద్రియా వీర ముష్టి మహిళా మండలి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మూసారాంబాగ్ బిజెపి కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి విచ్చేశారు. ముందుగాకేక్ కట్ చేసిఒకరినొకరు తినిపించుకుని సంబురాలు చేసుకున్నారు. అనంతరం మహిళా మణులకు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి రంగంలో మహిళలు రాణించాలని కోరారు. ఎప్పుడైతే మహిళలు చైతన్యవంతులు అవుతారో అప్పుడే మన హక్కులను సాధించుకున్న వాళ్ళం అవుతామని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో మహిళా మండలి అధ్యక్షురాలు కాటపల్లి అండాలు,ప్రధాన కార్యదర్శి కడెం విజయ రాణి, కోశడికరి కడెం సునీత తదితరులు పాల్గొన్నారు.

# రెండు సంవత్సరాల్లో వరంగల్‌లో ఫ్లైట్ ఎగురుతుంది:మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్,మార్చి 12 ప్రజావినికిడి:
రెండు సంవత్సరాల్లో వరంగల్‌లో ఫ్లైట్ ఎగురుతుందని, 18 నెలల్లో ఉప్పల్, నారపల్లి ఫ్లై ఓవర్ పూర్తి చేస్తామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. అసెంబ్లీ ఆవరణలో బుధవారం మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌లు విలేకరులతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ రామగుండం, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుల గురించి కేంద్ర మంత్రి రాంమ్మోహన్ నాయుడు తో చర్చించానని ఆయన తెలిపారు. తాను, పొన్నం ప్రభాకర్ తెలంగాణ కోసం పోరాడుతుంటే కెసిఆర్ తన కుటుంబంతో కలిసి సోనియా గాంధీని కలిశారన్నారు.ఎస్ఎల్‌బిసి టన్నెల్ దగ్గర ఎమోషన్ పరిస్థితి ఉందన్నారు. తాను ఒక మాట అంటే దానిని కొందరు ట్రోల్ చేస్తున్నారన్నారు. అయినా వారిని పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్ర కార్యవర్గాన్ని వేసుకోలేని అసమర్ధత పార్టీ బిఆర్ఎస్ అని ఆయన ఆరోపించారు. అక్రమంగా సంపాదించిన సొమ్ము ను సోషల్ మీడియాలో బిఆర్ఎస్ కుమ్మరిస్తుందన్నారు. కెసిఆర్ పాస్‌పోర్ట్ దొంగ , ఆయన అసెంబ్లీకి వస్తే హడావిడి ఎందుకని ఆయన ప్రశ్నించారు.
అసెంబ్లీ సెక్రటరీపై మంత్రి పొన్నం అసహనం
మంత్రి పొన్నం ప్రభాకర్ అసెంబ్లీ సెక్రటరీపై అసహనం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల దగ్గర ఉన్న పాత అసెంబ్లీ పాస్‌లను పరిశీలించిన పొన్నం ఇంకా పాత కార్డులనే ఎందుకు కొనసాగిస్తున్నారని అసెంబ్లీ సెక్రటరీని మంత్రి పొన్నం ప్రశ్నించారు. ఇంకెప్పుడు ఈ కార్డులను మారుస్తారని సెక్రటరీని మంత్రి పొన్నం అడిగారు. త్వరలోనే దీనిపై నిర్ణయం తీసుకుంటామని మంత్రి పొన్నం విలేకరులకు హామీనిచ్చారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# మహోద్యమంలా మహిళా సాధికారత




- విద్యా ఉద్యోగాల్లో 33శాతం రిర్వ్షషన్లు మా ఘనతే
- తల్లికి, చెల్లికి ఆస్తులను పంచి ఇవ్వని వ్యక్తి పాలన చేశాడు
- డీలిమిటేషన్‌తో 75మంది మహిళలకు అసెంబ్లీలో చోటు
- మహిళా సాధికారతపై అసెంబ్లీలో సిఎం చంద్రబాబు

**అమరావతి,**మార్చి 12 ప్రజావినికిడి:

తమ ప్రభుత్వంలో ఏ కార్యక్రమం చేపట్టినా మహిళలను దృష్టిలో పెట్టుకునే చేశామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. శాసనసభలో మహిళా సాధికారితపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. ఓవైపు మహిళా దినోత్సవం జరుపుకుంటున్న సమయంలోనే మహిళల పట్ల వివక్షత చూపడం జరుగుతోందన్నారు. ఎన్టీఆర్ టీడీపీ పెట్టినప్పటి నుంచి ఉమెన్ ఎంపవర్‌మెంట్‌కు కృషి చేశారని గుర్తుచేశారు. మహిళా సాధికారిత కోసం నిన్న, నేడు, రేపు టీడీపీ పనిచేస్తుందని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ సిద్దాంతం జండర్ ఈక్విటీ ద్వారా ఆడవారికి సమాన అవకాశాలు కల్పించడమని తెలిపారు. మహిళా సాధికారతను మాటల్లో చెప్పడం కాదని.. చేతల్లో చేసి చూపించాలన్నారు. తెదేపాతోనే మహిళా సాధికారత ప్రారంభమైందని చెప్పారు. మహిళలకు ఆస్తిలో హక్కును తొలిసారి ఎన్టీఆర్ కల్పించారని గుర్తుచేశారు. 'తల్లి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వని వ్యక్తి గతంలో సీఎంగా ఉన్నారు. ఇచ్చిన ఆస్తిని కూడా వెనక్కి తీసుకునేందుకు కోర్టుకు వెళ్లారు. ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన వ్యక్తే.. తల్లి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వలేదు. మా ప్రభుత్వ హయాంలో తొలిసారి విద్యా, ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాం అని చంద్రబాబు అన్నారు.. దీంతో వారు బాగా చదువుకున్నారు.ప్రస్తుతం మహిళలకే ఎదురుకట్నం ఇచ్చే పరిస్థితి వచ్చింది. ఆడబిడ్డ పుడితే రూ.5 వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశాం. స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాం. డీలిమిటేషన్ పూర్తయితే సుమారు 75 మంది మహిళలు అసెంబ్లీకి వస్తారని అన్నారు. పసుపు, కుంకుమ కింద రూ.10 వేల చొప్పున రూ.9,689 కోట్లు ఇచ్చాం. మహిళలకు భద్రత, నమ్మకాన్ని కలిగించాం. తెలుదేశం పార్టీ.. తెలుగింటి ఆడపడుచుల పార్టీ. దీపం-2 కింద 3 సిలిండర్లు ఉచితంగా ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. డ్వాక్రాలో మహిళలు రూపాయి పొదుపు చేస్తే నేనూ రూపాయి ఇచ్చాను. డ్వాక్రా సంఘాల మద్దతుతో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేస్తాం. రాజధాని కోసం 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాలు ఇచ్చారు. భూమి అంటే సెంటిమెంట్.. ఎవరూ ఇవ్వడానికి ఇష్టపడరు. ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారు. అమరావతి బతికి ఉందంటే కారణం మహిళలు చూపించిన చొరవ, తెగువేనని అన్నారు. మహిళా సాధికారిత ప్రారంభం అయ్యింది టీడీపీతోనే అని చెప్పుకొచ్చారు. 1986లో మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు ఇచ్చారన్నారు. మహిళా విద్యకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చామన్నారు. 1995లో మహిళా ఎంపవర్‌మెంట్ కోసం ఆలోచిస్తూ డ్వాక్రా ఉమెన్ ద్వారా ఎంపవర్ చేయాలని నిర్ణయించామన్నారు. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని తెలిపారు. దీని వల్ల ఆడబిడ్డలు చదువుకున్నారని... వారు కూడా పనిచేయడం ప్రారంభించారన్నారు. సూర్యకుమారి ఐఏఎస్... ఆమె 1996లో గ్రూప్ వన్ ఆఫీసర్‌గా సెలెక్ట్ అయ్యి ఈరోజు మహిళా శిశు సంక్షేమ శాఖా సెక్రెటరీగా పనిచేస్తున్నారన్నారు.

# జనసేన ఆవిర్భావ సభ 'జయకేతనం'




**అమరావతి,**మార్చి 12 ప్రజావినికిడి: :ఈ నెల 14న జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభకు 'జయకేతనం' అని పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నామకరణం చేశారు. ఈ విషయాన్ని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడ వద్ద జనసేన పార్టీ నిర్వహిస్తున్న 'జయకేతనం' సభ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి జనసైనికులు, వీర మహిళలు తరలిరానున్నారని... ఇతర రాష్ట్రాల నుంచి కూడా జనసైనికులు, ముఖ్యంగా తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడుల నుంచి సైతం పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జరిగే ఈ సభ స్థానిక చరిత్ర, సంస్కృతికి అద్దం పట్టేలా ఉంటుందని మనోహర్ తెలిపారు. ఈ ప్రాంతానికి విశేష సేవలందించిన మహానుభావులను స్మరించుకునే విధంగా మూడు ముఖద్వారాలకు వారి పేర్లు పెట్టామని ఆయన వెల్లడించారు. తొలి ద్వారానికి పిఠాపురం మహారాజు శ్రీ రాజా సూర్యరావు బహదూర్ పేరు పెట్టామని తెలిపారు. ఆయన విద్యాభివృద్ధికి, సేవా కార్యక్రమాలకు ఎనలేని కృషి చేశారని వివరించారు. రెండవ ద్వారానికి రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులకు సహాయం చేసిన దొక్కా సీతమ్మ పేరు పెట్టామని వెల్లడించారు. ఇక మూడవ ద్వారానికి విద్యాసంస్థలు స్థాపించి చరిత్ర సృష్టించిన మల్లాది సత్యలింగం నాయకర్ పేరు పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ ముగ్గురు మహానుభావులు ఆయా ప్రాంతాలకు చేసిన సేవలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తిని భావితరాలకు అందించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మనోహర్ పేర్కొన్నారు.

భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు జనసేనకు అఖండ విజయాన్ని అందించారని మనోహర్ అన్నారు. పోటీ చేసిన ప్రతి స్థానంలో జనసేన విజయం సాధించిందని, ఇది జనసైనికులు, వీర మహిళలు, నాయకుల నిస్వార్థ సేవలకు ఫలితమని ఆయన కొనియాడారు.

ఈ విజయాన్ని పురస్కరించుకుని, పవన్ కళ్యాణ్ గారికి కృతజ్ఞతలు తెలుపుతూ, పిఠాపురం ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసేందుకు ఈ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మార్చి 14న జరిగే ఈ సభలో

# అధికారంలో ఉన్నా... ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల వెంటే పయనం



**అమరావతి,**మార్చి 12 ప్రజావినికిడి:

అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని, ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉంటుందని పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. వైఎస్సార్‌సీపీ 15వ ఆవిర్భావ వేడుకలు బుధవారం ఏపీ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన వేడుకలకు హాజరైన వైఎస్ జగన్.. మహానేత వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించి, పార్టీ జెండా ఆవిష్కరించి ప్రసంగించారు. వైఎస్సార్‌సీపీ ఇవాళ 15వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటోంది. ప్రజల కష్టాల నుంచి వైఎస్సార్‌సీపీ పుట్టింది. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి పోరాడుతోంది. ప్రతిపక్షంలో కూర్చోవడం మనకు కొత్త కాదు. అధికారంలో ఉన్నవాళ్లకు ఎప్పటికప్పుడు ధీటైన సమాధానమే ఇస్తున్నాం. ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉంటామని అన్నారు. జగన్ చెప్పాడంటే.. చేస్తాడంతే అనే నమ్మకం ప్రజల్లో ఏర్పడింది. ఇవాళ ప్రజల్లోకి ధైర్యంగా కాలర్ ఎగరేసుకుని వెళ్లగలిగే స్థితిలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఉన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటుంది. 3-4 ఏళ్ల తర్వాత మళ్లీ అధికారంలోకి వచ్చేది మనమే అని రు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టిన ఆయన.. ఇవాళ వైఎస్సార్‌సీపీ చేపట్టిన ఫీజు పోరు గురించి ప్రస్తావించారు. ఈ వేడుకల్లో పార్టీ ముఖ్యనేతలంతా పాల్గొన్నారు. ప్రజాభ్యుదయమే పరమావధిగా ఎదుగుతున్న వైఎస్సార్‌సీపీ సవాళ్లనే సోపానాలుగా మార్చుకుంది. ప్రజాసమస్యల పరిష్కారంపై మడమ తిప్పకుండా పోరాటాలు చేస్తోంది. మహానేత వైఎస్సార్ ఆశయ సాధన లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఈ క్రమంలోనే రాజకీయాల్లో నైతిక విలువలను చాటిచెప్పిన వైఎస్ జగన్ 'నేను విన్నాను.. నేను ఉన్నానంటూ' ప్రజలకు భరోసా ఇస్తున్నారని అన్నారు. దేవుని దయ, ప్రజలందరి చల్లని దీవెనలతో నేడు 15వ ఏట అడుగుపెడుతున్నాం. కోట్లాది మంది ప్రజలు ఆకాంక్షల దిశగా అడుగులు వేసిన పార్టీగా వైసిపసి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ప్రజల ఆశలకు ఒక రూపం ఇచ్చిన ఘనత పార్టీ సభ్యులదన్నారు. ఈ మూడేళ్ళలోనే.. మూడు దశబ్దాల అభ్యుదయం కన్పిస్తోందన్నారు. అధికారం కోసం కొట్లాడే రాజకీయం కాకుండా సేవ చేయడంలో పోటీ చూపిస్తోంది కాబట్టే ఇంత ప్రజాదరణ దక్కుతోంది అన్నారు. జగన్ పాలనలో సంక్షేమానికి గట్టి పునాది వేశాం. అది మన నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే సాధ్యమైందని సజ్జల అన్నారు. ప్రతి కుటుంబం కుంగిపోతున్న తరుణంలో.. విద్యా, వైద్యం అందిస్తూ సమగ్ర మార్పునకు కృషి చేశారు. చదువు కొనాల్సిన అవసరం లేకుండా.. చదువుకునే పరిస్థితి రాష్ట్రంలో వచ్చింది. రాజకీయంగా అన్ని వర్గాలకు సాధికారత తీసుకొచ్చాం. మహిళలకు నిజమైన సాధికారత దిశగా అడుగులు వేశామని సజ్జల పేర్కొన్నారు.మనకు ప్రత్యర్థులు ఎవరూ లేరు...ప్రజల్ని మోసం, దగా చేసే వారే ప్రజలకు ప్రత్యర్థులు. అటువంటి వారి కుయుక్తులకు చెక్ పెట్టాలి. మిగిలిన పార్టీలకు మనకు పొంతన లేదు. శాశ్వతంగా ప్రజల మన్ననలు పొందేలా నిలబడే పార్టీ మనది.ప్రజల జీవితంలో మమేకం అయిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు' అని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.

## కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ కారుకు ప్రమాదం

### ప్రమాదంలో మంత్రికి స్వల్ప గాయాలు

### అలాగే విజయవాడ బయలుదేరిన మంత్రి



న్యూఢిల్లీ,మార్చి 12 ప్రజావినికిడి: దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన కారు ప్రమాదంలో కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ గాయపడ్డారు. రెండు కార్లు ఢీకొని తృటిలో ప్రాణాపాయం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. షెడ్యూల్ ప్రకారం కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ బుధవారం సాయంత్రం విజయవాడ రావాల్సి ఉంది. ఈ మేరకు పార్లమెంట్ భవనం దగ్గరలోని విజయ్ చౌక్ నుంచి ఎయిర్‌పోర్టుకు ఆయన కారులో బయలుదేరారు. అయితే మార్గమధ్యంలో ఓ వాహనాన్ని తప్పించబోయిన కేంద్రమంత్రి డ్రైవర్.. సడెన్ బ్రేక్ వేశాడు. దీంతో ఎదురుగా వస్తున్న మరో కారును శ్రీనివాసవర్మ వాహనం ఢీకొట్టింది. సడెన్ బ్రేక్ వేయడంతో కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ తల, కాలుకు స్వల్పగాయాలు అయ్యాయి. డ్రైవర్‌కు మాత్రం ఎలాంటి గాయాలూ కాలేదు. ఈ ప్రమాదంతో కాసేపు ఆందోళనకు గురైన కేంద్రమంత్రి అనంతరం తేరుకుని అదే కారులో విమానాశ్రయానికి చేరుకున్నారు. సాయంత్రం 05:30 గంటల సమయానికి విమానం ఎక్కి విజయవాడ బయలుదేరారు. విజయవాడలో గురువారం జరిగే ఓ కార్యక్రమంలో కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ పాల్గొననున్నారు. మరోవైపు శ్రీనివాసవర్మకు ప్రమాదం జరిగిందని తెలుసుకున్న బీజేపీ శ్రేణులు ఆందోళనకు గురయ్యారు.

------

## ప్రజావాణి సమస్యల పరిష్కారానికి కృషి

### హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి

హైదరాబాద్,మార్చి 12 ప్రజావినికిడి: ప్రజావాణి ద్వారా సమస్యల పరిష్కారానికి హైడ్రా చేస్తున్న కృషిని కమిషనర్ రంగనాథ్ వివరించారు. ఒకప్పటి చెరువుల పరిస్థితి, ఇప్పటి పట్టణీకరణ, హైడ్రా చేస్తున్న పనులపై బుధవారం ఆయన ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రజావాణికి నేరుగా వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఆన్‌లైన్‌లో కూడా చాలా ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ రాబోతోందని తెలిపారు. ఎప్పటికప్పుడు ఫిర్యాదుల పరిష్కారం కోసం కృషి చేస్తున్నా.. ఇంకా 10వేలకు పైగా పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు.

## శ్రీచైతన్యలో మూడోరోజూ దాడులు




హైదరాబాద్,మార్చి 12 ప్రజావినికిడి: శ్రీ చైతన్య విద్యా సంస్థలపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు తనిఖీలు మూడో రోజూ కొనసాగాయి. విద్యా సంస్థల అధినేత బొప్పన సత్యనారాయణ రావు, ఆయన కుటుంబసభ్యుల నివాసాల్లో ఐటీ అధికారుల సోదాలు జోరుగా సాగాయి. ముఖ్యంగా ఆయన కుమార్తెలైన బొప్పన సుష్మ, బొప్పన సీమ ఇళ్లలో కూడా ప్రత్యేక దర్యాప్తు జరుగుతోంది. జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 32, రోడ్ నెంబర్ 10లో ఉన్న బొప్పన సుష్మ, బొప్పన సీమ నివాసాల్లో ఐటీ అధికారులు మరింత తీవ్రంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అక్రమ ఆర్థిక లావాదేవీలకు సంబంధించి కీలక ఆధారాలను సేకరించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఇది ఇలా ఉండగా, సోదాల సమయంలో ఇద్దరు డైరెక్టర్లు అందుబాటులో లేకపోవడం గమనార్హం. వారిరివురు వచ్చిన తర్వాత ఐటీ శాఖ మరోసారి వారి నివాసాల్లో తనిఖీలు నిర్వహించే అవకాశముందని సమాచారం. విద్యా సంస్థల ద్వారా ఆదాయపు పన్ను మోసం చేసి, ఆ నిధులను మరొకచోటికి మళ్లించారని అనుమానం నేపథ్యంలో ఈ సోదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో వారి ఆస్తులపై మరిన్ని దర్యాప్తులు కొనసాగనున్నట్లు తెలుస్తోంది.విద్యా రంగంలో పేరొందిన సంస్థపై ఈ స్థాయిలో ఐటీ దాడులు జరగడం గమనార్హం. అధిక మొత్తంలో ఆదాయపు పన్ను ఎగవేశారని, ఆ నిధులను ఇతరత్రా మార్గాల్లో మళ్లించారని అనుమానంతో అధికారులు జాగ్రత్తగా అన్ని లావాదేవీలను పరిశీలిస్తున్నారు. సోదాల అనంతరం పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## ముగ్గురు ఐపిఎస్‌లపై సస్పెన్షన్ కొనసాగింపు

### - మరో ఆరు నెలలు పొడగించిన ప్రభుత్వం



**అమరావతి,**మార్చి 12 ప్రజావినికిడి:: ఏపీలో ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులపై సస్పెన్షన్‌ను ప్రభుత్వం మరో ఆరు నెలలు పొడిగించింది. ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు, విజయవాడ మాజీ సీపీ కాంతిరాణా , ఐపీఎస్ అధికారి విశాల్ గున్నిని గతంలో సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ గడువు ముగియడంతో సస్పెన్షన్‌ను సెప్టెంబరు 25 వరకు పొడిగిస్తున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. తప్పుడు కేసులో ముంబయి సినీ నటి కాదంబరీ జత్వానీని అరెస్టు చేసి, ఇబ్బందులకు గురిచేసిన వ్యవహారంలో ఈ ముగ్గురిపై పలు అభియోగాలున్నాయి. ముగ్గురూ అఖిలభారత సర్వీసు నిబంధనలు ఉల్లంఘించారన్న అభియోగాలపై రివ్యూ కమిటీ సిఫారసు తర్వాత ఐపీఎస్‌ల సస్పెన్షన్ పొడిగిస్తున్నట్టు ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.ం

## తెలంగాణ ప్రతినిధుల విషయం తేల్చండి

### : చంద్రబాబుకు కొండా సురేఖ లేఖ



**హైదరాబాద్,**మార్చి 12 ప్రజావినికిడి:తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖల అమలు విషయమై తితిదే అధికారులకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలని ఏపీ సీఎం చంద్రబాబునాయుడుకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ విన్నవించారు. ఈ మేరకు ఆమె బాబుకులేఖ రాశారు. 'తిరుమల వెంకన్న దర్శనం కోసం తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల సిఫార్సు లేఖలను అనుమతించాలని నిర్ణయించడం సంతోషం కలిగించింది. అయితే, తితిదే అధికారులు మీ ఆదేశాలను సరిగ్గా పట్టించుకోవడం లేదు. భక్తులకు ఇబ్బంది లేకుండా ఈ విషయంలో తితిదేకు సత్వరమే సూచనలు ఇవ్వాలని కోరుతున్నాం' అని చంద్రబాబుకు ఆమె విజ్ఞప్తి చేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

# ఓటీటీలోకి ముఫాసా
# ది లయన్ కింగ్




హాలీవుడ్ బ్లాక్ బస్టర్ 'ముఫాసా: ది లయన్ కింగ్' ఓటీటీలోకి రాబోతుంది. తాజాగా ఈ సినిమా ఓటీటీ అప్‌డేట్‌ని ప్రకటించారు. 'ది లయన్ కింగ్' సినిమాకు ప్రీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ అందుకోవడమే కాకుండా ఇండియాలోనే దాదాపు రూ.100 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఇక తెలుగులో ముఫాసా అనే రాజు పాత్రకు మహేశ్ బాబు డబ్బింగ్ చెప్పగా.. బాలీవుడ్ హిందీ వెర్షన్‌కి షారుఖ్ ఖాన్ డబ్బింగ్ చెప్పాడు. ముఫాసా కొడుకు పాత్ర అయిన సింబా పాత్రకు షారుఖ్ కొడుకు ఆర్యన్ ఖాన్ డబ్బింగ్ చెప్పాడు.ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక జియో హాట్‌స్టార్‌లో ఈ చిత్రం మార్చి 26 నుంచి తెలుగుతో పాటు ఇంగ్లీష్, హిందీ, తమిళం భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు వెల్లడించింది.

# విజయ్ ఆంటోనీ 25వ చిత్రం 'భద్రకాళి'

హీరోగా, నిర్మాతగా, లిరిసిస్ట్ గా, దర్శకుడిగా, సంగీత దర్శకుడిగా, ఎడిటర్‌గా ఇలా అన్ని రకాలుగా సత్తా చాటుకున్నారు విజయ్ ఆంటోనీ. ఆయన ప్రస్తుతం తన కెరీర్‌లో ప్రతిష్ఠాత్మకమైన 25వ చిత్రం 'భద్రకాళి'తో ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్ పై మీరా విజయ్ ఆంటోని సమర్పణలో అరుణ్ ప్రభు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.

తాజాగా భద్రకాళి సినిమాకు సంబంధించిన టీజర్‌ను రిలీజ్ చేశారు. "పిల్లి కూడా ఒక రోజు పులి అవును... అబద్ధం, అహంకారం అంతం అవును"... అంటూ ప్రారంభమైన ఈ టీజర్ ను చూస్తే... ఈ సినిమాలో విజయ్ ఆంటోని అసలు ఏ పాత్రను పోషిస్తున్నాడన్నది సస్పెన్స్ కలిగిస్తుంది. ఒకసారి ఫ్యామిలీ




మేన్‌లా, మరోసారి గ్యాంగ్ స్టర్‌లా అనిపిస్తున్నారు.. ఇంకో సందర్భంలో ఉన్నతాధికారిలా కనిపిస్తున్నారు... అసలు ఈ కిట్టు ఎవరు? అనే ఆసక్తిని రేకెత్తించేలా భద్రకాళి టీజర్‌ను కట్ చేశారు.

190 కోట్ల కుంభకోణం పాయింట్ చుట్టూ కథ తిరుగుతుందని అర్థమవుతోంది. ఇది కేవలం ఆరంభం మాత్రమే అంటూ చివర్లో వచ్చిన డైలాగ్‌తో టీజర్ మీద మరింత ఆసక్తిని పెంచేసినట్టు అయింది. విజయ్ ఆంటోని ఈ చిత్రంలో ఇది వరకు ఎన్నడూ కనిపించినంత స్టైలిష్‌గా, యాక్షన్ హీరోగా కనిపిస్తున్నారు. ఈ సినిమాకు విజయ్ ఆంటోని సంగీతాన్ని కూడా అందిస్తున్నారు.

సినిమాటోగ్రాఫర్ షెల్లీ కాలిస్ట్ విజువల్స్ ఈ టీజర్‌లో అద్భుతంగా అనిపిస్తున్నాయి. విజయ్ ఆంటోనీ ఆర్‌ఆర్, రేమండ్ డెరిక్ క్రాస్టా ఎడిటింగ్, రాజశేఖర్ కంపోజ్ చేసిన ఫైట్స్ ఈ టీజర్‌లో హైలెట్ అవుతున్నాయి.

ఈ సినిమాలో వాగై చంద్రశేఖర్, సునీల్ కృపలానీ, సెల్ మురుగన్, తృప్తి రవీంద్ర, మాస్టర్ కేశవ్ వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. టీజర్‌తో సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ భద్రకాళి సినిమాను సమ్మర్ కానుకగా విడుదల చేయాలని భావిస్తున్నారు.

# సాయిపల్లవి కోసం 'క్యూ' కడుతున్న కథలు!



సినిమా ప్రపంచం... ఇక్కడ అమ్మ పాత్రను పోషించేవారు కూడా అందంగానే కనిపించాలనే లెక్కలుంటాయి. అలాంటిది హీరోయిన్ గ్లామరస్ గా కనిపించాలని అనుకోకుండా ఎలా ఉంటారు? ఒకవేళ గ్లామరస్ గా కనిపించే ఆలోచన లేకపోతే ఇటువైపు రావడమే అనవసరం అనే మాటలు వినిపిస్తూనే ఉంటాయి. ఈ కారణంగానే నటనను మాత్రమే నమ్ముకుని రావడానికి చాలామంది హీరోయిన్స్ భయపడుతూ ఉంటారు.

కానీ గ్లామరస్ గానే కాదు... నటన పరంగా కూడా ఆకట్టుకోవచ్చని నిరూపించిన కథానాయికలు ఇక్కడ చాలా తక్కువమంది కనిపిస్తారు. అలాంటివారిలో సౌందర్య, స్నేహ, నిత్యామీనన్ వంటివారి పేర్లు కనిపిస్తాయి. ఆ జాబితాలో ఇప్పుడు వెలిగిపోతున్న పేరే సాయిపల్లవి. ఫ్యామిలీ ఆడియన్స్ ఆమెను ఇప్పుడు ఒక హీరోయిన్ గా చూడటం లేదు... తమ ఇంటి అమ్మాయిగా భావిస్తున్నారు. ఆమె సినిమాలకి కుటుంబ సమేతంగా వెళుతున్నారు.

నటన పరంగానే కాదు... డాన్స్ పరంగా కూడా సాయిపల్లవి నెక్స్ట్ లెవెల్లో కనిపిస్తుంది. మలయాళ, తమిళ, తెలుగు సినిమాల మీదుగా ఆమె ప్రయాణం బాలీవుడ్ వరకూ వెళ్లింది. సాయిపల్లవి ఉంటే ఆ ప్రాజెక్టు క్రేజ్, మార్కెట్ పెరగడానికి ఎక్కువ సమయం పట్టడం లేదు. ఇక అది లేడీ ఓరియెంటెడ్ కథ అయితే ప్రత్యేకించి చెప్పవలసిన పనేలేదు.

అందువల్లనే సాయిపల్లవి కోసం ఇప్పుడు చాలామంది మేకర్స్ వెయిట్ చేస్తున్నట్టు టాక్. సాయిపల్లవి చేసే సినిమాలలో సహజంగానే ఆమె పాత్రకి ప్రాధాన్యత ఉంటుంది. ఇక నాయిక ప్రధానమైన పాత్రలలో ఆమె మరింత జీవిస్తుంది. ఎంతటి బలమైన కథనైనా ఆడియన్స్ వరకూ తీసుకుని వెళ్లగలిగే సత్తా ఆమెకి ఉంది. అందువలన చాలామంది మేకర్స్ ఆమెను దృష్టిలో పెట్టుకుని కథలను తయారుచేసుకుంటున్నారు. ఆ కథలను ఆమెకు వినిపించడం కోసం గట్టిగానే ట్రై చేస్తున్నారట. ఒకేసారి ఇన్ని భాషల నుంచి ఇంతటి క్రేజ్ ను... డిమాండ్ ను తెచ్చుకోవడం నిజంగా గొప్ప విషయమే.

# మోహన్ బాబు గురించి వస్తున్న వార్తల్లో నిజం లేదు
## : సినీ నటి సౌందర్య భర్త



సినీ నటి సౌందర్యకు సంబంధించి నటుడు మోహన్ బాబుపై పలు వార్తలు ఇటీవలి కాలంలో తెరపైకి వస్తున్నాయి. సౌందర్య మరణం ప్రమాదవశాత్తు జరిగింది కాదని... ఆమెను పక్కాగా ప్లాన్ చేసి చంపేశారంటూ ఖమ్మం జిల్లాకు చెందిన ఒక వ్యక్తి ఇటీవల నిరసనకు దిగారు. మోహన్ బాబుపై సంచలన ఆరోపణలు చేశారు. దీనికి సంబంధించి ఫిర్యాదు కూడా చేశారు. హైదరాబాద్ జల్ పల్లిలో ఉన్న ఫామ్ హౌస్ ని కూడా తన అదుపులో ఉంచుకుని మోహన్ బాబు అనుభవిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సౌందర్య భర్త రఘు స్పందించారు. హైదరాబాద్ లోని ఒక ప్రాపర్టీ గురించి మోహన్ బాబు పేరును అనవసరంగా ప్రస్తావిస్తున్నారని రఘు చెప్పారు. ఆ వార్తలన్నీ అవాస్తవాలేనని అన్నారు. తన భార్య సౌందర్య ఆస్తులను మోహన్ బాబు చట్ట విరుద్ధంగా స్వాధీనం చేసుకోలేదని చెప్పారు. మోహన్ బాబుకు, తమకు మధ్య ఎలాంటి ఆస్తి లావాదేవీలు లేవని అన్నారు.

తన భార్య, అత్త, బావమరిది ఆయనతో మంచిగా ఉండేవారని తెలిపారు. సౌందర్య మరణించిన తర్వాత కూడా... ఆయనతో తమకు మంచి స్నేహం ఉందని చెప్పారు. మోహన్ బాబుపై అసత్య వార్తలు వస్తున్న నేపథ్యంలోనే తాను అసలు విషయాలు ఏమిటో చెప్పాలనుకున్నానని తెలిపారు. ఇలాంటి తప్పుడు కథనాలను ప్రచురించవద్దని కోరారు. సాఫ్ట్ వేర్ ఇంజినీర్ గా పని చేస్తున్న రఘును 2003లో సౌందర్య పెళ్లి చేసుకున్నారు. 2004లో హెలికాప్టర్ ప్రమాదంలో ఆమె దుర్మరణం చెందారు. 2004 లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ తరపున సౌందర్య ప్రచారం చేశారు. ఎన్నికల ప్రచారం కోసం బెంగళూరు నుంచి కరీంనగర్ కు బయల్దేరిన వెంటనే హెలికాప్టర్ క్రాష్ అయింది. ఈ ప్రమాదంలో ఆమె సజీవదహనం అయ్యారు.



# వేసుకునే ది ఖరీదైన బట్టలు.. తినేది మాత్రం నూడుల్స్

: మోడల్ గా కెరీర్ ను మొదలుపెట్టిన బాలీవుడ్ నటి దియా మీర్జా మాజీ మిస్ ఆసియా ఫసిఫిక్ ఇంటర్నేషనల్2001 విన్నర్ అనే విషయం తెలిసిందే. సమాజ సేవ చేస్తూ ఎక్కువగా గుర్తింపు దక్కించుకున్న దియా మీర్జా హీరోయిన్ గా పలు సినిమాల్లో నటించింది. కానీ దియా హీరోయిన్ గా పెద్దగా పేరు సంపాదించుకోలేకపోయింది. ఇదిలా ఉంటే రీసెంట్ గా దియా మీర్జా తాను మోడలింగ్ లోకి వచ్చిన కొత్తల్లో తాను పడిన ఇబ్బందులు, ఎదుర్కొన్న సవాళ్ల గురించి మాట్లాడింది. మొదట్లో తాను డబ్బు లేక చాలా ఇబ్బంది పడ్డానని, ఫ్యామిలీ నుంచి ఎలాంటి సపోర్ట్ ఉండేది కాదని, చాలీచాలని డబ్బుతో జీవితాన్ని నెట్టుకొచ్చినట్టు తెలిపింది దియా మీర్జా. 2000వ సంవత్సరంలో తాను, లారా దత్తా, ప్రియాంక చోప్రా మిస్ ఇండియా పోటీల్లో పాల్గొన్నామని ఆమె చెప్పింది. ప్రియాంకకు తన ఫ్యామిలీ నుంచి ఫుల్ సపోర్ట్ ఉండేదని, లారా దత్తాకు, తనకు ఇంట్లో వారి సపోర్ట్ ఉండేది కాదని చెప్పింది. మోడలింగ్ చేస్తున్న టైమ్ లో ముంబైలో ఓ చిన్న రూమ్ లో లారా రెంట్ కు ఉండేదని, తాను ముంబైకు వచ్చినప్పుడు లారా చాలా హెల్ప్ చేసేదని, లారా ఇంట్లోనే తాను కూడా ఉండేదని చెప్పింది. చిన్న ఇల్లు అయినప్పటికీ ఇద్దరం అందులోనే అడ్జస్ట్ అయిపోయేవాళ్లమని, ఫ్యాషన్ షో లో పాల్గొనడానికి ఖరీదైన బట్టలు వేసుకున్నప్పటికీ తినడానికి చేతిలో చిల్లి గవ్వ కూడా ఉండేది కాదని, నూడుల్స్ తిని కడుపు నింపుకునే వాళ్లమని, వేసుకునేది ఖరీదైన బట్టలు, తినేది మాత్రం నూడుల్స్ అని తమ పరిస్థితిని చెప్పుకుని తాను, లారా నవ్వుకునేవాళ్లమని దియా మీర్జా ఆనాటి రోజుల్ని గుర్తు చేసుకుంది. మిస్ ఇండియా పోటీల్లో లారా దత్తా విన్నర్ గా నిలవగా, ఫస్ట్ రన్నరప్ గా ప్రియాంక చోప్రా, సెకండ్ రన్నరప్‌గా దియా మీర్జా నిలిచారు. 2001లో రెహ్నా హై తేరే దిల్ మే సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన దియా మీర్జా ఆ తర్వాత బాలీవుడ్ లో పలు సినిమాల్లో నటించింది. 2021లో నాగార్జున తో కలిసి వైల్డ్ డాగ్ సినిమా చేసి తెలుగు ప్రేక్షకులకు పరిచయైన దియా మీర్జా మోడల్‌గా, నటిగా, నిర్మాతగా అన్నింటికీ మించి సమాజ సేవకురాలిగా బాగా గుర్తింపు దక్కించుకుంది.

## ఇండస్ట్రీకి వచ్చి సెటిల్ కానివారికి
# కిరణ్ అబ్బవరం అండ



యువ కథనాయకుడు కిరణ్ అబ్బవరం ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం దిల్‌రుబా. ఈ సినిమాకి విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తుండగా.. రవి, జోజో, జోస్, రాకేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. రుక్సర్ థిల్లాన్ కథానాయికగా నటిస్తుండగా.. మార్చి 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది చిత్రయూనిట్. అయితే ఈ వేడుకలో కిరణ్ మాట్లాడుతూ.. ఇండస్ట్రీక్రి వచ్చి ఇబ్బంది పడుతున్న వారికి నేను తోడుంటానని తెలిపాడు. హైదరాబాద్‌లోని కృష్ణ నగర్‌కి నేను వచ్చినప్పుడు నాతో పాటు 50 మంది ఉండేవాళ్లం. అందరం కలిసి పనిచేయాలని చెప్పి బావార్చి దగ్గర కలిసేవాళ్లం. స్టోరీలు చెప్పుకునేవాళ్లం. అయితే రోజురోజుకి మా సంఖ్య తగ్గి 50 నుంచి 10కి పడిపోయింది. ఇప్పుడయితే ఇద్దరు ముగ్గురు కూడా కనిపించట్లేదు. దీనికి కారణం ఏంటి అంటే అవకాశలు రావడం. అవకాశం వచ్చిన వాళ్లు ఇక్కడనే సెటిల్ అవుతారు. కానీ అవకాశలు రాకుండా అలానే మిగిలిపోయిన వాళ్లు ఇంటికివెళ్లిపోతున్నారు. సినిమాలు అంటే పేరెంట్స్‌కి కూడ నమ్మకం లేదు. అందుకే ఇండస్ట్రీక్రి వచ్చి ఇబ్బంది పడుతున్న వారికి నేను తోడుండాలి అనుకుంటున్నాను. నేను ఇప్పుడు చిన్న హీరోనే కానీ నాకు తోచినంతా సాయం చేయడం చేస్తాను. ప్రతి సంవత్సరం సినిమా అంటే పిచ్చి ఉండే 10 మంది వ్యక్తులకు నేను ఆర్థిక సాయం చేయడమే కాకుండా ఆదుకుంటాను. కొత్త వారిని ఇండస్ట్రీలోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాను. నా సినిమాలలో కూడా కొత్తవారికి అవకాశం ఇవ్వమని నిర్మాతలను అడుగుతాను. నాకంటే టాలెంట్ ఉన్నవాళ్లు చాలమంది బయట ఉన్నారు. నాకు అవకాశం వచ్చింది. మీకు రేపు అవకాశం రావచ్చంటూ కిరణ్ చెప్పుకోచ్చాడు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613